www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -19 ఆదివారం 3 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రుతుపవనాలు వస్తున్నాయ్!

## ఈసారి ముందస్తుగానే నైరుతి పలకరింపు

**న్యూఢిల్లీ మే 2 ,(ప్రజావినికిడి):**

మే నెలలో దేశవ్యాప్తంగా నైరుతి ముందస్తువర్షాలు పడతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ)అంచనా వేసింది. ఈ నెలలో సాధారణం కంటే ఎక్కువవర్షపాతం నమోదవుతుం దని ప్రకటిం చింది. ేశవ్యాప్తంగాసగటు వర్షపాతం కంటే 110 శాతం ఎక్కువ వర్షాలు కురవడం జరుగుతుందని తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో అధిక వర్షపాతం నమోదు అవుతుందని పేర్కొంది. ఇదివేడిని తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తుం ది. ఉత్తరభారతదేశం సహా దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 64.1మిల్లీ మీటర్లు ఉంటుంది. ఈ ఏడా ది దానికంటే ఎక్కువవర్షాలు ఆశించవచ్చు.

- ఈ నెల 14-16 మధ్య అండమాన్ దీవులకు
- సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడొచ్చు
- దక్షిణాది రాష్ట్రాల్లో అధికవర్షపాతం
- మే నెలలో పగలు కంటే రాత్రి వేళల్లో ఎక్కువ ఉక్కపోత
- భారత వాతావరణవిభాగం వెల్లడి
- తెలంగాణలో క్లైమాక్స్కు చేరిన ఎండలు
- పలుచోట్ల భారీ వర్షాల సూచన

2లో.



# పవన్ కళ్యాణ్ కు బాబు పరామర్శ



- హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు
- ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స
- హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు
- శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన
- తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

2లో.




# నేడు నీట్

**అమరావతిమే 2 ,(ప్రజావినికిడి): :**వైద్య విద్య కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)-2026 ఆదివారం జరగనుంది. దేశవ్యాప్తంగా జరగనున్న ఈ పరీక్షకు నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ(ఎన్టిఎ) ఏర్పాటు చేస్తోంది. సుమారు దేశవ్యాప్తంగా సుమారు 22.79లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు ఎన్టిఎ దేశవ్యాప్తంగా 552 పట్టణాల్లో, ఇతర దేశాల్లో 14 చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు **మిగతా 2లో...**

# భద్రతా కార్డులు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం పీఆర్సీ నివేదికకు ఆదేశం

## మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం : ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మే 2 ,(ప్రజావినికిడి):**

తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ, తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించినట్టు తెలిపారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులు అందజేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని తెలిపారు. **మిగతా 2లో...**



# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు

- : ఏపీ ప్రభుత్వ సరికొత్త అడుగు
- మనమిత్ర సేవలను అందుబాటులోకి తెచ్చిన ఏపీ ప్రభుత్వం
- డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా కీలక నిర్ణయం
- వాట్సాప్ ద్వారా వైద్య సేవలను, సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం




**అమరావతిమే 2 ,(ప్రజావినికిడి):** ప్రజలకు, వైద్యులకు ఆరోగ్య సేవలను మరింత సులభతరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా... ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) సేవలను 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. ఇకపై ప్రజలు మరియు వైద్యులు తమ మొబైల్ నుంచి 9552300009 వాట్సాప్ నంబర్‌కు "హాయ్" లేదా "ఎఱ" అని మెసేజ్ పంపి..**మిగతా 2లో...**

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

## సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత

## ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**నెల్లూరు మే 2 ,(ప్రజావినికిడి):**

పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. **మిగతా 2లో...**

# బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు

## నోటిఫై చేసిన కేంద్రం

## దేశీయ సంస్థల ఉనికికి ముప్పు




# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక కార్యక్రమం
- ఆధునిక బోధన పద్ధతులపై టీచర్లకు శిక్షణ
- ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే తరగతి గది మారుతుందన్న మంత్రి లోకేష్



**అమరావతిమే 2 ,(ప్రజావినికిడి):**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. **మిగతా 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

ఈ బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనను (క్రిటికల్ థింకింగ్) పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి అంశాలపై వీరికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ప్రపంచ స్థాయి ఉత్తమ విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ వివరించారు.

“ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితేనే తరగతి గది రూపాంతరం చెందుతుంది“ అనే బలమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలు మెరుగుపడి, రాష్ట్ర విద్యా వ్యవస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్ కు బాబు పరామర్శ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు సూచించారు.

ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై క్లుప్తంగా చర్చించుకున్నట్లు సమాచారం. తన ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు నీట్

చేసింది. ఎపిలో సుమారు 70వేల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 28 పట్టణాల్లో సుమారు 150పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అరగంట ఎన్టిఏ తెలిపింది. ఆదివారం పలు చోట్ల వర్షం కురిసే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా విద్యార్థులు ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంది. విద్యార్దులకు ఏవైనా సందేహాలు ఉంటే 011-40759000/011-69227700 నెంబర్లకు కాల్ చేయడం గానీ, neetug2026@nta.ac.in మెయిల్ ద్వారా గానీ సంప్రదించవచ్చని తెలిపింది.

# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు

తదనంతరం వచ్చే మెనూలో ‘ఆరోగ్య శాఖ‘ ఆప్షన్‌ను ఎంచుకుని ఈ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సరికొత్త విధానం ద్వారా వైద్యులు తమ రిజిస్ట్రేషన్ వివరాలు, దరఖాస్తుల స్థితిగతులు, రాబోయే సీఎమ్‌ఈ (జవీజు) కార్యక్రమాలు, క్రెడిట్ పాయింట్ల సమాచారాన్ని అరచేతిలోనే తెలుసుకోవచ్చు. అలాగే, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఓపీ సేవలు, బ్లడ్ బ్యాంక్ లలో రక్త లభ్యతతో పాటు ఆసుపత్రులలో మందులు, శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉందో లేదో ఇట్టే ఆరా తీయవచ్చు. వైద్యులకు, రోగులకు ఒకే వేదికపై అత్యవసర సమాచారాన్ని అందిస్తూ, పౌరసేవలను మరింత చేరువ చేసే దిశగా ఏపీ ప్రభుత్వం వేసిన ఈ అడుగు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.


# రుతుపవనాలు వస్తున్నాయ్!

అండమాన్ నికోబార్ దీవులకు నైరుతిరుతుపవనాలు మే 14 నుండి 16 తేదీల మధ్య చేరుకుంటాయని అంచ నా వేశారు. అనేక ప్రాంతాల్లోమెరుపు లు, ఉరుము లతో కూడిన వర్షాలు కురవవచ్చు.కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులతో కూడిన రోజులు సాధారణంకంటే ఎక్కువగా ఉండవచ్చు. హిమాలయ పర్వత పాదప్రాంతాలు, తూర్పు తీర రాష్ట్రాలు, గుజరాత్, మహారాష్ట్రలో ఎక్కువ వేడి రోజులు నమోదవవచ్చు. కనీస ఉష్ణోగ్రత అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ గా ఉంటాయి.ఈ వర్షాలు వేడి ఒత్తిడిని తగ్గించి వ్యవసాయం, నీటి సమస్యలకు ఉపశమ నం కలిగిస్తా యి. వాతావరణ శాఖ డైరెక్టర్‌జనరల్ మృత్యుంజయ మోహపాత్రా ఈ అంచనాలనువివరించారు. మే నెలలో దేశంలో చల్లని రోజులు, వేడిరాత్రులు ఉండవచ్చని తెలిపారు. ఈ నైరుతి ముందస్తువర్షాలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల వేసవివేడిని తగ్గించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా వర్షాలుసాధారణం నుండి ఎక్కువగా ఉండేలా అంచనా వేశారు. ఈపరిణామాలు వ్యవసాయం, సాధారణ జీవనానికి మంచి ఫలితాలను ఇవ్వవచ్చు.

# సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

## ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి

**హైదరాబాద్,మే 2 ,(ప్రజావినికిడి):**



శంషాబాద్ వద్ద ఓఆర్‌ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్‌ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

------

# భద్రతా కార్డులు

”ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేండ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6 వేల కోట్లు చెల్లిస్తాం. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతల నిర్ణయం మీదే. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని ఆదేశించాం. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటాం. జూన్ 1లోగా ఆరోగ్య భద్రత కార్డులను ఉద్యోగులకు అందిస్తాం. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలి. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వండ మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది” అని ఆయన భరోసా ఇచ్చారు.

**పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాం : డిప్యూటీ సీఎం భట్టి**

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను చాలా వరకు పరిష్కరించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రూ.వేల కోట్ల బిల్లులు పేరుకుపోయాయని చెప్పారు. దీనిపై కసరత్తు చేసి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నట్టు తెలిపారు. 100 రోజుల్లో దాదాపు రూ.6 వేల కోట్ల పెన్షన్ బకాయిలను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులపై ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ దక్పథంతో ఆలోచించారని చెప్పారు. వారి సమస్యల పరిష్కారం కోసం సీఎం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిందని గుర్తు చేసుకున్నారు. టీవీవీపీలో 13,100 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పీఆర్సీ, హెల్త్ కార్డుల సమస్యలతోపాటు ఉద్యోగ సంఘాల ఇతర డిమాండ్లను పరిష్కరించాలని సీఎంకు వారు విజ్ఞప్తి చేశారు.

**5న నిరసన కార్యక్రమాలు రద్దు**

సీఎంతో చర్చల నేపథ్యంలో ఈ నెల 5న నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంతో పాటు అన్ని రకాల కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్టు ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, టీజీఈజేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రికి వారు ధన్యవాదాలు తెలిపారు. సీఎం హామీపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు, కో చైర్మెన్లు చావ రవి, జి.శ్రీనివాస్ రెడ్డి, పి.దామోదర్ రెడ్డి, జి.సదానందం గౌడ్, వి.రవీందర్ రెడ్డి, ముజీబ్ హుస్సేన్, బి.శ్యాం, కటకం రమేశ్, రామకృష్ణ గౌడ్, టి.లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎండీ అబ్దుల్లా టీజీఈజేఏసీ సెక్రెటరీ జనరల్ వి. రాజశేఖర్, నాయకులు కె.రామకృష్ణ, ఎస్.రాములు, ఏ.వెంకటేశం, బానాల రామిరెడ్డి, నిర్మల, దర్శన్ గౌడ్, రమేశ్ పాక, తెల్కలపల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

# బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు

## నోటిపై చేసిన కేంద్రం

## దేశీయ సంస్థల ఉనికికి ముప్పు

**న్యూఢిల్లీ మే 2 ,(ప్రజావినికిడి):**

భారత బీమా రంగాన్ని విదేశీ కార్పొరేట్ కంపెనీల చేతిలో పెట్టడానికి మోడీ సర్కార్ తుది నిర్ణయం తీసుకుంది. దేశీయ బీమా కంపెనీల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ రంగంలో ఉన్న 74 శాతం పరిమితిని ఎత్తివేస్తూ.. విదేశీ ఇన్వెస్టర్లు ఇకపై భారతీయ బీమా సంస్థల్లో పూర్తి స్థాయి యాజమాన్య హక్కులను పొందేందుకు వీలు కల్పించింది. ‘సబ్ కా బీమా సబ్ కి రక్షా’ చట్టం-2025 కింద తీసుకువచ్చిన ఈ మార్పులు దేశీయ బీమా మార్కెట్ ముఖచిత్రాన్ని మార్చనున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**చెప్పాపెట్టకుండా కొనెయ్యచ్చు.**

ఆర్థిక శాఖ నూతన నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు ప్రభుత్వ ముందస్తు అనుమతి అవసరం లేకుండానే ఆటోమేటిక్ రూట్ ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చు. బీమా రంగ నియంత్రణ సంస్థ అయిన ఐఆర్‌డీఏఐ పరిశీలన, ఆమోదం తర్వాతే ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఆర్థిక శాఖ పేర్కొంటున్నప్పటికీ విదేశీ సంస్థలకు ఇది పెద్ద అడ్డంకి ఏమీ కాదు. బీమా కంపెనీలతో పాటు ఇన్సూరెన్స్ బ్రోకర్లు, రీ-ఇన్సూరెన్స్ ఏజెంట్లు, థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు వంటి మధ్యవర్తిత్వ సంస్థలకు కూడా ఈ 100 శాతం వెసులుబాటు వర్తిస్తుంది. దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో పేరున్న బీమా దిగ్గజాలు నేరుగా భారతీయ మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఏర్పడింది.ప్రయివేటు బీమా రంగంలో పూర్తి స్థాయి విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించినప్పటికీ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ)లో విదేశీ పెట్టుబడుల పరిమితిని కేవలం 20 శాతానికే పరిమితం చేస్తూ ప్రత్యేక నిబంధనను కొనసాగిస్తోంది. ఇతర బీమా కంపెనీలకు వర్తించే 100 శాతం ఎఫ్‌డీఐ నిబంధన ఎల్‌ఐసికి వర్తించదని పేర్కొంది. యాజమాన్య హక్కులు విదేశీయుల చేతికి వెళ్లినప్పటికీ ఆయా కంపెనీల్లో చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ లేదా సీఈఓ వంటి అత్యున్నత పదవుల్లో కనీసం ఒక్కరైనా నివాస భారతీయ పౌరుడై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే విదేశీ వాటాల మార్పిడిలో జరిగే ఆర్థిక లావాదేవీలు ఆర్బీఐ నిర్దేశించిన ఫెమా నిబంధనలకు లోబడి ఉండాలి. మెజారిటీ విదేశీ వాటాలున్న సంస్థలు తప్పనిసరిగా భారతీయ కంపెనీల చట్టం-2013 కింద రిజిస్టర్ కావాల్సి ఉంటుంది.

**ప్రధాన ప్రమాదాలు..**

బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను కేంద్రం అనుమతించడం దేశీయ కంపెనీల ఉనికిని ముప్పులోకి నెట్టే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపారమైన మూలధనం, అత్యాధునిక సాంకేతి కత కలిగిన అంతర్జాతీయ దిగ్గజాలు నేరుగా రంగప్రవేశం చేయడం వల్ల చిన్న స్థాయి స్వదేశీ కంపెనీలు తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి వస్తుంది. విదేశీ సంస్థలు మార్కెట్ వాటా కోసం ధరల యుద్ధానికి దిగితే, పరిమిత వనరులు న్న స్థానిక సంస్థలు నష్టాల భారంతో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. తద్వారా ఈ కీలక రంగంపై దేశీయ పట్టు సడలి, నిర్ణయాధికారాలన్నీ విదేశీ యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉంటుంది.అదే విధంగా 100 శాతం విదేశీ యాజమాన్యం వల్ల భారతీయుల వ్యక్తిగత, ఆర్థిక డేటా భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కంపెనీ లాభాలన్నీ విదేశాలకు తరలిపోవడమే కాకుండా.. కీలక పదవుల్లో భారతీయులు ఉండాలనే నిబంధనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయే ముప్పు ఉంది. ఎల్‌ఐసీకి రక్షణ కల్పించిన ప్రభుత్వం ప్రయివేటు రంగంలోని భారతీయ కంపెనీలను ప్రపంచ దిగ్గజాల పోటీకి వదిలేయడం వల్ల దీర్ఘకాలంలో దేశీయ బీమా పరిశ్రమ విదేశీ శక్తుల గుత్తాధిపత్యంలోకి వెళ్లే ఆస్కారం ఉంది.

**పెన్షన్ రంగంలోనూ కీలక సంస్కరణకు సిద్ధం..**

పెన్షన్ రంగంలోనూ కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచాలని సర్కారు భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనతో కూడిన బిల్లును వచ్చే (జులై లేదా ఆగస్టు) పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే మోడీ సర్కార్ కు బీమా రంగాన్ని ప్రయివేటు పరం చేస్తున్న తీరుపై పౌర సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

# ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

## సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దు

## అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచన


**అమరావతి, మే 2 ,(ప్రజావినికిడి):** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక కరెంట్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఉత్పత్తి , సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దన్నారు. శనివారం విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో ఎక్కడా కరెంట్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల



ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 3 మే 2026

# బండ్లగూడ భూ 'కుంభకోణం' పై చర్యలేవి.?





## వెనక్కి తగ్గిన ఫిర్యాదుదారుడు.నిమ్మకు నీరెత్తిన అధికారులు..!

**8౦౦ కోట్ల ప్రభుత్వ భూమి కేసులో అనూహ్య మలుపు..**

**ప్రలోభాలకు లొంగి కేసు (ఎఫ్ ఐ ఆర్ నెంబర్. 1821/2022) ఉపసంహరించుకున్న పోషం శంకర్.?**

**ప్రజా ఆస్తి హరించుకుపోతుంటే దర్యాప్తు అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు.?**

**ప్రభుత్వ ఆస్తిని రికవరీ చేసుకోవాలని సామాజిక కార్యకర్త బాబా గౌడ్..**




**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
బండ్లగూడ భూ కుంభకోణం కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. 8౦౦ కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడతానని, అక్రమార్కుల జాతకాలు బయటపెడతానని ప్రకటించిన సామాజిక కార్యకర్త పోషం శంకర్ గౌడ్, ఇప్పుడు అనూహ్యంగా తన పోరాటం నుండి వెనక్కి తగ్గినట్లు విశ్వసనీయ సమాచారం. నిందితులు ఆఫర్ చేసిన భారీ ప్రలోభాలకు లొంగి, ఆయన 2022లో ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన కేసును ఉపసంహరించుకున్నారనే వార్తలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

### 9లొంగిపోయిన 'పోరాటం'.. ప్రశ్నిస్తున్న సమాజం!

గతంలో అక్రమార్కుల బెదిరింపులకు భయపడనని, వారి ఆఫర్లను తిరస్కరించానని చెప్పిన శంకర్ గౌడ్, 2022లో ఏ కారణంతో కేసు ఉపసంహరణకు మొగ్గు చూపారు? వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాన్ని తాకట్టు పెట్టారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే, ఇక్కడ ప్రధానాంశం శంకర్ గౌడ్ నిర్ణయం మాత్రమే కాదు..కళ్లు మూసుకున్న దర్యాప్తు యంత్రాంగం వైఖరి కూడా!

### అధికారుల తీరుపై 'పబ్లిక్ ఇంటరెస్ట్' ప్రశ్నలు..

ఒక క్రిమినల్ కేసులో, ముఖ్యంగా వందల కోట్ల ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారంలో ఫిర్యాదుదారుడు వెనక్కి తగ్గినంత మాత్రాన కేసు క్లోజ్ అవుతుందా?

**1. ప్రజా ప్రయోజనం :** ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ కాదు. 800 కోట్ల ప్రభుత్వ ఆస్తికి సంబంధించిన విషయం. ఇందులో భారీ ఎత్తున ప్రజల ప్రయోజనం ముడిపడి ఉంది.

**2. పోలీసుల బాధ్యత:** ఫిర్యాదుదారుడు రాజీ పడినా, జరిగిన నేరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగింది కాబట్టి, దర్యాప్తు అధికారులు 'సుమోటో'గా కేసును ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు.?

**3.ముందస్తు కుట్ర:** నకిలీ విల్లులు, ఫోర్జరీ సంతకాలు, తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించడం వంటివి తీవ్రమైన నేరాలు. వీటిపై పక్కా ఆధారాలు ఉన్నా, అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారు.?


ఒక సామాజిక కార్యకర్త ప్రలోభాలకు లొంగిపోవచ్చు, కానీ చట్టాన్ని రక్షించాల్సిన అధికారులు కూడా అదే బాటలో నడుస్తున్నారా? కోట్ల విలువైన సర్కారు భూమి అన్యాక్రాంతం అవుతుంటే 'ఫిర్యాదుదారుడు కేసు విరమించుకున్నాడు' అనే సాకుతో దర్యాప్తును అటకెక్కించడం ఎంతవరకు సమంజసం?

### కుట్ర నేపథ్యం..

ఉప్పల్ మండలం బండ్లగూడ సర్వే నంబర్ 36 లోని 74 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ భూమిపై మాఫియా కన్ను పడింది.
ఫోర్జరీ: చనిపోయిన వారి పేరుతో నకిలీ విల్లులు సృష్టించి ఏ-1 శివప్రసాద్ భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడు.
అక్రమ ప్రాజెక్టు: "పల్లవి గార్డెనియా" పేరుతో నకిలీ డోర్ నంబర్లను సృష్టించి అపార్ట్‌మెంట్ ప్రాజెక్టును మొదలుపెట్టారు.

### బోనులో ఉన్న నిందితులు:

ఈ కేసులో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ ఎఫ్ఐఆర్ నెం : 1821/2022 కింద వేజండ్ల శివప్రసాద్, శ్రీ చక్ర డెవలపర్స్, దేపా భాస్కర్ రెడ్డి సహా 14 మందిపై సెక్షన్ 409,420, 468,471 వంటి కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.
నిందితుల వివరాలు (ఏ1 నుండి ఏ14):
ఏ1: వేజండ్ల శివప్రసాద్ (66), హయత్ నగర్. (ఫోర్జరీ విల్లు, మరణ ధ్రువీకరణ పత్రాల సృష్టికర్త).
ఏ2: శ్రీ చక్ర డెవలపర్స్ & కన్స్ట్రక్షన్స్, ఎల్బీనగర్.
ఏ3: గొల్లూరు శ్రీధర్ కుమార్.
ఏ4: గాట్ల రవీంద్ర.
ఏ5: శ్రీ కీర్తి కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్.
ఏ6: దేపా భాస్కర్ రెడ్డి - కుంభకోణానికి ప్రధాన సూత్రధారి.
ఏ7: దేపా సురేఖ.
ఏ8: సి.హెచ్. శ్రీ ప్రియ.
ఏ9: ఎం.శివరామ్ రెడ్డి.
ఏ10: మెసర్స్ పల్లవి డెవలపర్స్.
ఏ11: నుచ్చు వీరేశం యాదవ్.
ఏ12: నుచ్చు విష్ణువర్ధన్ యాదవ్.
ఏ13: నుచ్చు రుక్మిణి.
ఏ14:ఎస్. పల్లవి.


FIRST INFORMATION REPORT
(Under Section 154 and 157 Cr.P.C)
T.S.P.M. Orders 470,500

1. District Rachakonda P.S. LB Nagar Year 2022 FIR No. 1821/2022 Date 12-11-2022
2. Acts & Section(s): 409,420,447,468,471,481,120b,r/w 34 IPC,156(3) CrPC
3. a) Occurrence of Offence: Day Saturday Date & Time From
Date & Time To Prior To 12-11-2022 19:20:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 12-11-2022 19:20:00
General Diary Reference: Entry No 37 Date & Time 12-11-2022 19:20:00
4. Type of Information: Referred by court
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 3 km, North Beat No.
b) Address Place Nagole Area/Mandal Street/Village Bandlaguda village
City/District Rachakonda State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Sri Posham Shankar Goud
b) Father's /Husband's Name Yerraiah
c) Date/Year of Birth Age Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. 9949993450
h) Address House No H No 11-3-124/103 Area/Mandal Saroornagar Street/Village
City/District RANGA REDDY State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Vejendla Shiva Prasad
b) Father's /Husband's Name V Ramaiah
c) Occupation d) Caste e) Gender Male
f) Age 66 Nationality India
g) Address
House No H No 11-29 Street/Village Area/Mandal Hayathnagar
City/District RANGA REDDY State TELANGANA PIN
h) Phone(Off) Phone(Resi) Cell No
i) Email
Serial No : 2
a) Name Sri Chakra Developers & Constructions
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality
g) Address

### నేర పూరిత కుట్ర - అక్రమ సామ్రాజ్యం:

బండ్లగూడ సర్వే నంబర్ 36 లోని ప్రభుత్వ భూమిలో 10 ఎకరాలను (గ్రా.చీశీ.36/5) రాచకొండ కనకయ్య అనే వ్యక్తికి కేటాయించినట్లు రికార్డులు సృష్టించారు.
కనకయ్య మరణించకముందే ఆయన పేరుతో నకిలీ విల్లు (వీల్ డిడ్) అదేవిదంగా ఫోర్జరీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు.

జీహెచ్ఎంసీ అధికారుల అండతో ఖాళీ భూమిలో ఇళ్లు ఉన్నట్లుగా నకిలీ డోర్ నంబర్లు సృష్టించి,భవన నిర్మాణ అనుమతులు పొందారు.

పల్లవి గార్డెనియా పేరుతో అపార్ట్‌మెంట్ ప్రాజెక్టును నిర్మిస్తూ అమాయక కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్తులు ఎవరికీ అలుసు కాకూడదు. ఒక వ్యక్తి రాజీ పడితే వ్యవస్థ మొత్తం లొంగిపోవాలా? రాచకొండ పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి దర్యాప్తును ముమ్మరం చేయాలి. పల్లవి గార్డెనియా వంటి వివాదాస్పద వెంచర్లలో పెట్టుబడి పెట్టే ముందు ప్రజలు జాగ్రత్త వహించాలి. ఒకవేళ మోసపోయి ఉంటే, చట్టబద్ధంగా ఫిర్యాదు చేసి సొమ్మును రికవరీ చేసుకోవాలని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ సూచిస్తున్నారు. ఈ ఉదంతానికి అప్పటి ఆర్డీవో లచ్చిరెడ్డే ప్రత్యక్ష కారకుడు - బాబా గౌడ్

## షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఐమ్యాక్స్ వీధి దీపాల ఏర్పాటు



**షాద్‌నగర్,(ప్రజా వినికిడి):**
మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సౌకర్యార్థం మరో కీలక అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు. 1వ అదేవిదంగా 12వ,13వ వార్డు పరిసర ప్రాంతంలో ఐమ్యాక్స్ వీధి దీపాలను ఏర్పాటు చేసే పనులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్ అలాగే 12వ వార్డు కౌన్సిలర్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముబారక్ అలీ ఖాన్ మాట్లాడుతూ,ప్రజల భద్రత అలాగే సౌకర్యం దృష్ట్యా వీధి దీపాల ఏర్పాటు ఎంతో అవసరమని నాయకులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ,తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని వారు కోరారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ముబారక్ అలీ ఖాన్ స్పష్టం చేశారు.

## వేసవి కాలంలో యువకులు జాగ్రత్త వహించాలి

**ఎండలో జాగ్రత్తలు పాటించాలి :కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్ సూచనలు**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు అలాగే యువకులు మధ్యాహ్న సమయంలో క్రికెట్ వంటి బహిరంగ క్రీడలు ఆడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధిక వేడి కారణంగా శరీరంలో నీటి కొరత డీహైడ్రేషన్ తలనొప్పి,తల తిరగడం, అలసట, వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఎక్కువ ఎండ ఉన్న సమయంలో క్రికెట్ ఆడకుండదు
ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రంగా ఉండటంతో ఈ సమయాల్లో బయట ఆడకూడదని కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్ హెచ్చరిస్తున్నారు. పిల్లలు ఎక్కువసేపు ఎండలో ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అవసరమైతే ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో మాత్రమే క్రీడలకు అనుమతించాలని సూచిస్తున్నారు. అలాగే తరచుగా చల్లటి నీరు, జ్యూస్‌లు తాగడం, తలపై టోపీ ధరించడం, తేలికపాటి దుస్తులు వేసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. ఎండలో క్రికెట్ ఆడటం ఆరోగ్యానికి ప్రమాదకరం. సరైన సమయం ఎంచుకుని,తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే క్రీడలు ఆడాలిఅని ఫయాజ్ తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది :ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి.



బాధిత బంధువు రాధిక కు రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని జనప్రియ నందు నివాసం ఉండే చంద్రశేఖర్ రెడ్డి నరాలకు సంబందించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు)ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు మాధవరం నర్సింహా రావు,రుద్ర యాదగిరి నేత తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘువతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు,ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన తిరుమణి శంకర్ గౌడ్ దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన శంకర్ గౌడ్ ను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మండువేసవిలో భక్తుల దాహార్తి తీర్చేందుకు దాత బొట్టు రమేష్ మిత్ర బృందం చల్లని మంచినీటిని భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు,అన్నారం రఘు గౌడ్,మంచిరేవుల అశోక్,గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,క్యాసెట్ శ్రీనివాస్,లక్ష్మారెడ్డి, యాదగిరి,తులసి రామ్, రఘునందన్ రెడ్డి,సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, జగన్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్,రవి,హనుమంత్ రెడ్డి,రవీందర్,నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ,అవినీతి రాజకీయాలకు తెలంగాణ ప్రజలు ముగింపు పలకాలి : డాక్టర్ కె.లక్ష్మణ్

**మే 10న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని మోదీ భారీ బహిరంగ సభను విజయవంతము చెయ్యండి**





**శంషాబాద్,(ప్రజా వినికిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ గోపాల్ గౌడ్ ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చా అఖిల భారత అధ్యక్షులు,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,వీరేందర్ గౌడ్, ప్రేమేందర్ రెడ్డి,కొప్పు భాష,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ రాజకీయాలు,అవినీతి పాలనతో తెలంగాణ సంపదను దోచుకున్నాయని తీవ్రంగా విమర్శించారు.

గతంలో ఒక కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సంపద ఢిల్లీకి కప్పం కట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని, కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సమగ్రత,అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తున్నారని, మహిళలు,ఎస్సీ,ఎస్టీ,బీసీల రాజకీయ సాధికారత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ నిజాయితీగా మద్దతు ఇవ్వలేదని విమర్శించారు.యూపీఏ హయాంలో మహిళా బిల్లుపై జరిగిన సంఘటనలను ప్రజలు మర్చిపోలేదన్నారుడీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా,జనాభా ప్రాతిపదిక కాకుండా ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 50 శాతం వరకు పార్లమెంట్,అసెంబ్లీ స్థానాలను పెంచే దిశగా మోదీ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని,దీని ద్వారా మహిళలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. అనంతరం మే 10న సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు,పార్టీ కార్యకర్తలు, మేధావులు పెద్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.కుటుంబ వారసత్వ రాజకీయాలు నడిపే కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు భిన్నంగా బీజేపీ సాధారణ కార్యకర్తలకు అవకాశాలు కల్పించే పార్టీ అని అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని,నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.

# పెద్ది శంకర్‌కు దాసరి లెజెండరీ ఫిలిం అవార్డు



**హైదరాబాద్, (ప్రజావినికిడి):** హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో దాసరి లెజెండరీ ఫిలిం అవార్డ్స్2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ్ సత్యనారాయణ మిత్రబృందం సారథ్యంలో జరిగిన ఈ వేడుకకు సినీ ప్రముఖులు, సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను, సీనియర్ నటుడు సుమన్ చేతుల మీదుగా 'రెడీ టూ సర్వ్' స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పెద్ది శంకర్ కు దాసరి లెజెండరీ ఫిలిం అవార్డు ప్రదానం చేశారు.అనాథలు, వృద్ధులు,పేదల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను అతిథులు, నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.అవార్డు స్వీకరించిన అనంతరం పెద్ది శంకర్ మాట్లాడుతూ, తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన నిర్వాహకులు తుమ్మలపల్లి రామ్ సత్యనారాయణకు,అలాగే అవార్డు అందజేసిన దర్శకుడు బోయపాటి శ్రీను, నటుడు సుమన్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ గుర్తింపు తన సేవా కార్యక్రమాలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచన.









**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ లోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి,స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సభలో ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్ లు ముఖ్య అతిధులు సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, పిల్లలను సెల్‌ఫోన్లకు అతుక్కుపోకుండా నియంత్రిస్తూ,వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు దాటిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా (హెచ్ పి వి) టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ టీకా సురక్షితమై,దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తూ సహకరిస్తోందని, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు.
కుటీర పరిశ్రమల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం సైబర్ క్రైమ్‌లు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని కిరణ్మయి హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు,ఓటీపీలు పంచుకోవద్దని, మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా 1908 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారుదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, విద్యకు అత్యంతప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుతో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. మహిళల సంక్షేమానికి ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, తక్కువ ధరలో గ్యాస్ సిలిండర్,రైతులకు రైతు భరోసా, పెన్షన్లు,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూ.238 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,మున్సిపల్ కమిషనర్ సునీత,మండల విద్యాధికారి మనోహర్,ఫరూక్ నగర్ మండల తాహసిల్దార్ నాగయ్య,ఎంపీడీవో బన్సీలాల్ ,అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా దినంగా

# మార్చిన ముత్తినేని కోటేశ్వరరావు



**అనంతగిరి: మే 2 ,(ప్రజావినికిడి):**
అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీల వద్దకు స్వయంగా వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ వారికి చల్లదనాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కూలీల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పుట్టినరోజును ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామ ప్రజలు, కూలీలు ఆయన సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.

# రంగారెడ్డి జిల్లా నేతలతో కెటిఆర్ భేటీ

## సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్,మే 2 ,(ప్రజావినికిడి):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలోఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా ఈ భేటీలో చర్చించారు. స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్) ఎన్నికల్లో మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలను కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తెలంగాణ

## ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే 2 ,(ప్రజావినికిడి):**




తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు, విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
ఈ నెల 10వ తేదీన గౌరవనీయులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా పరేడ్ గ్రౌండ్,సికింద్రాబాద్ లో నిర్వహించే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని శనివారం రోజు ఉమ్మడి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమీక్ష సమావేశ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రభరి,ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి,డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు,మాజీ కౌన్సిలర్ అంజన్ కుమార్ గౌడ్ మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు హాజరు కావడం జరిగింది.

## ఉపాధి హామీ పథకం మేట్లు మరియు

# కూలీలకు అవగాహన కార్యక్రమం

**మే 2 ,(ప్రజావినికిడి):**
ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలుసద్వినియోగం చేసుకోవాలి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మేట్లకు కూలీలకు అవగాహన కల్పించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో ఈరోజున ఉపాధి హామీ పథకం మేట్లకు మరియు కూలీలకు గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర ఉపాధి హామీ పనులపైఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు అవుతున్న ఈ పథకం ద్వారా ఈఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 125 రోజుల పాటు పని కల్పించే అవకాశం ఉందని ఆయన వివరించారు ప్రస్తుతం నిర్ణయించిన ప్రకారం కూలీలకు దినసరి వేతనంగా 307 రూపాయలు చెల్లించనున్నట్లు సర్పంచ్ తెలిపారు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల జాబితా సిద్ధమైనదని సోమవారం నుండి కూలీలు అందరికి పనులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు పనికోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతి గ్రూపుకు పనులు కేటాయిస్తామని ఆయన తెలిపారు కూలీలు పనిచేసే సమయంలో ఎండలతీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం 6 గంటల నుండి పనులు



ప్రారంభించి 10 గంటలకల్లా పనులు ముగించాలని మేట్లకు కూలీలకు సూచించారు పనుల దగ్గర 2 సార్లు ఫోటో హాజరు విధానం దృష్టా ప్రతి 50 మంది కూలీలకు ఒక చదువుకున్న వ్యక్తిని మొబైల్ ఆఫరేటింగ్ విధానం తెలిసిన వ్యక్తిని నియమించుకోవాలని మేట్లకు కూలీలకు సూచించారు అలాగే ఉపాధి హామీ పథకంమేట్లు మరియు కూలీలు అందరు తప్పకుండా వ్యవసాయ కార్మిక సంఘంలో చేరాలని ప్రతికూలీ 10 రూపాయలు చెల్లించి వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు అలాగే పనుల దగ్గర గ్రామ పంచాయితీ తరఫున కూలీలకు నీడ సౌకర్యం మంచినీటి సౌకర్యం కల్పించబడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మేట్ల సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు గడ్డం వీరబాబు బుర్రా వీరబాబు చింతకాయల నాగేంద్ర బాదరబోయిన నాగేంద్ర నేరెళ్ళ నర్సయ్య మేళ్ళచెర్వు గురవయ్యగాదె వీరభద్రం మరియు ఉపాధి హామీ పథకంకూలీలు తదితరులు పాల్గొన్నారు

# వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్

**ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి: షర్మిల**

**ఎన్నికల తర్వాత ప్రజలపై భారం మోపడం మోదీకి అలవాటు -ఒకేసారి రూ. 993 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆరోపణ**

**పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**మే 2 ,(ప్రజావినికిడి):**
వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వేషాలు కట్టి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై 'బండ బాదుడు' మోపడం మోదీకి అలవాటుగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారు.
ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ ఈ ధరల పెంపేనని షర్మిల ఎద్దేవా చేశారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై ఒకేసారి రూ. 993, 5 కిలోల సిలిండర్‌పై రూ. 549 పెంచిన ఘనత మోదీకే దక్కుతుందని ఆమె అన్నారు. కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెరిగిందని ఆరోపించారు. ఈ అద్భుత



ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.
ఈ ధరల పెంపు సామాన్యులకు వాతలు పెట్టడమేనని, బయట తినేవారిపై పెనుభారంగా మారుతుందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్, చిన్న హోటళ్లు నడుపుకునే వ్యాపారుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచారని విమర్శించారు. చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాలు ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ధరలు పెరిగాయని ప్రజలపై భారం వేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పెంచిన ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల స్పష్టం చేశారు.

# బతుకమ్మకుంట ముమ్మాటికీ చెరువే

**అక్కడ చెరువు పదెకరాల్లో ఉన్నట్లు నాసా చిత్రాలు ఉన్నాయి -ఎడ్ల సుధాకర్ హైకోర్టుకు వెళ్లడంపై హైడ్రా కమిషనర్ వివరణ**

**హైదరాబాదమే 2 ,(ప్రజావినికిడి):** హైదరాబాద్ బతుకమ్మ కుంట చెరువు భూమి తనదే అని, అక్కడ తాను వ్యవసాయం కూడా చేసినట్లు హైకోర్టును ఎడ్ల సుధాకర్ ఆశ్రయించిన క్రమంలో అందుకు ఆధారాలు లేవని, అయినా చెరువును ఆక్రమించి వ్యవసయాం చేయడం కూడా నేమేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ అంశం ఇటీవల పెద్దఎత్తున చర్చకు తెరలేపింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా స్పందించారు. బతుకమ్మ కుంటను హైడ్రా అభివృద్ధి చేయడంపై ఎడ్ల సుధాకర్ పిటిషన్ వేశారని తెలిపారు. 1986 నాటి అన్ రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ మాత్రమే ఆయన వద్ద ఉందని.. రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఉంటేనే రూల్ ప్రకారం చెల్లుబాటు అవుతుందని రంగనాథ్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధిపై డివిజన్ బెంచ్‌కు సుధాకర్ వెళ్లారని.. కంటెంప్ట్ ఆర్డర్‌లో కోర్టు తమను తప్పుపట్టిందని హైడ్రా కమిషనర్ చెప్పారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం అక్కడ



బోర్డులు, ఇతర నిర్మాణాలు తొలగించామని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తామని స్పష్టం చేశారు. సుధాకర్ అసలు అక్కడ చెరువే లేదని అంటున్నారని.. కానీ 1990 నాటి నాసా శాటిలైట్ ఫోటోల్లో బతుకమ్మ కుంట కనిపిస్తోందన్నారు. 1970లో భారతీయ సర్వే ఆఫ్ ఇండియా నీటి సర్వేల్లోనూ పూర్వం నుంచే చెరువు ఉన్నట్లు తేలిందన్నారు. ఎర్రకుంట పేరుతో 1975 పహానీలలో 563/-1తో బతుకమ్మ కుంట ఉందన్నారు. సుధాకర్ భూమిని చెరువుగా మార్చామనేది నిజం కాదని.. తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నార్సింగ్‌లోని ముష్కిమ్ చెరువు ఆక్రమణ కూల్చివేతలపై ముందుగానే సమాచారం ఇచ్చామని హైడ్రా కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశామని.. సీఎం ఆదేశాలతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐలాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపైనా డ్రైవ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకూ హైడ్రా 2,093 ఎకరాల భూమిని రికవరీ చేసిందన్నారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ప్రకారం ఆ భూముల విలువ రూ.80 వేల కోట్ల వరకు ఉంటుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రా పరిధిలో 90 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటివరకు నమోదయ్యాయని వెల్లడించారు. ఫాతిమా కాలేజ్ విషయంలో హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టీఎల్ డిమార్కింగ్ చేయాలని రంగనాథ్ చెప్పుకొచ్చారు.

## ఓట్ల లెక్కంపులో ఇసి మరో కీలక నిర్ణయం

## అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు

**కోల్‌కతా,మే 2 ,(ప్రజావినికిడి):** )ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు పక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. భద్రతకు భరోసా ఇచ్చారు. స్థానిక తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఈ ఆరోపణలను ఖండించారు. ఇదంతా భాజపా పనేనని ఆరోపించారు.

# ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

**మే 2 ,(ప్రజావినికిడి):** తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఎపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది.





ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు మాట్లాడడం లేదు. పంచాయితీల్లో వేయి తడపనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువువుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్లు అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనే
పరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్లుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమిషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం, రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి.

# హర్మూజ్ జలసంధింపై కొత్త నియమాలు

### పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు -ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన

**టెహ్రాన్, మే 2 ,(ప్రజావినికిడి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉంటాయన్నారు. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హోర్ముజ్ జలాలు భద్రత,
అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్లు ఐఆర్‌జీసీ పేర్కొంది . కాగా, 'పర్షియన్ గల్ఫ్ కేవలం నీలి జలాల కేంద్రం మాత్రమే కాదు. అది మన గుర్తింపు. మన నాగరికతలో ఒక భాగం. ప్రపంచ దేశాల మధ్య అనుసంధాన కేంద్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మార్గం' అని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్న విదేశీ బలగాలకు ఇది ఓ హెచ్చరికగా చూడాలి. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్




జలసంధి విషయంలో కొత్త అధ్యాయం మొదలుకానుందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఆర్‌జీసీ నౌకాదళ విభాగం కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధిలోని కీలక సముద్ర మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన సమీకరణాలు, నిబంధనలు సిద్ధమయ్యాయని.. సుప్రీం లీడర్ ఆదేశాలకు అనుగుణంగా వాటిని అమలుచేస్తామని వెల్లడించింది. ఇరాన్ ప్రజల శక్తిసామర్థ్యాలు, గొప్పతనానికి ప్రతీకగా, జీవనోపాధి, ప్రాంతీయ భద్రతకు ఆధారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఐఆర్‌జీసీ నౌకాదళం ఓ ప్రకటన చేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా 'ప్రెస్ టీవీ' తెలిపింది. మరోవైపు.. హర్మూజ్‌లో అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 42 నౌకలను అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.
ఇటీవల పర్షియన్ గల్ఫ్ దినోత్సవం సందర్భంగా హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ ఓ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కీలక జలమార్గంపై ఇరాన్ అధికారం, నిర్వహణ అంశాలను అందులో ప్రస్తావించారు. జలసంధి నుంచి వచ్చే ఆదాయాన్ని ఇరాన్ రియాల్స్‌లో వసూలుచేయడం, ఇరాన్‌పై ఆంక్షలు విధించిన, దురాగతాలకు పాల్పడిన దేశాల నౌకలు పరిహారం చెల్లించేలా చూడటం, నౌకల రాకపోకలను మా సైనికులే నియంత్రించేలా చూడటం వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

# ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

### మరోమారు మెలిక పెట్టిన ట్రంప్

**వాషింగ్టన్,మే 2 ,(ప్రజావినికిడి):** పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ శాంతి చర్చల విషయంలో మాత్రం పూర్తి స్పష్టత రావడం లేదు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం విషయంలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాకిస్థాన్ ద్వారా ఇరాన్ పంపించిన ప్రతిపాదన తనకు నచ్చలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఇరాన్ ప్రతిపాదన అంగీకరించదగిన స్థాయిలో లేదు. ఒప్పందం సాధ్యమవుతుందో లేదో చెప్పడం కష్టం' అని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. దీంతో ఇరాన్-అమెరికా మధ్య చర్చలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నట్టు అర్థమవుతోంది. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలని, నౌకా దిగ్బంధనం తొలగించాలని ఇరాన్ అడుగుతోంది. అలాగే అణు కార్యక్రమం గురించి ఇప్పటికప్పుడు ఒక ఒప్పందానికి రాకూడదని భావిస్తోంది. అయితే అమెరికా మాత్రం తమ డిమాండ్లను నెరవేరిస్తేనే చర్చలపై ముందుకు వెళ్లాలని అనుకుంటోంది అణు కార్యక్రమం విషయంలో పూర్తి స్పష్టత కావాలని, అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని , అప్పటివరకు నౌకా దిగ్బంధన కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు అనిశ్చితిలో పడ్డాయి. 'ఒప్పందం కుదరకపోతే ఇతర మార్గాలను కూడా పరిశీలించాల్సి వస్తుంది' అని ట్రంప్ తాజాగా హెచ్చరించారు. సైనిక చర్యలకు దిగే అవకాశాలున్నాయని సంకేతాలు ఇచ్చారు.

# సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

### కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం

**న్యూఢిల్లీ, మే 2 ,(ప్రజావినికిడి):** సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది.



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది. టీఎంసీ పిటిషన్‌పై తదుపరి ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది. ఏప్రిల్ 13 నాటి ఆ సర్క్యులరే అమలవుతుందని స్పష్టం చేసింది.

# లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

### ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా

**జమ్మూ, మే 2 ,(ప్రజావినికిడి):** క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్దార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్‌టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.

# సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

### ఐపిఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్ ముఠాల ఆటకట్టు

**హైదరాబాద్,మే 2 ,(ప్రజావినికిడి):** ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్



ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వ్టంల్ల÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొ÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

----------

# రిటైర్మెంట్ ఆలోచన లేదు: స్టార్క్

ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. సుదీర్ఘ విరామం, గాయాల తర్వాత ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ స్టేడియంలో అడుగుపెట్టాడు. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మిచెల్ స్టార్క్ తన రీ-ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. రాజస్థాన్ బ్యాటర్లను వణికించి 3 కీలక వికెట్లు పడగొట్టి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు.అయితే మ్యాచ్ సమయంలో స్టార్క్ బౌలింగ్ చేతికి భారీగా కట్లు ఉండటం చూసి అతని ఫిట్ నెస్ ఇంకా పూర్తిస్థాయిలో లేదని.. త్వరలోనే ఆయన ఆటకు స్వస్తి పలుకుతాడని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఈ పుకార్లకు మిచెల్ స్టార్క్ మ్యాచ్ అనంతరం ముగింపు పలికాడు. తన రిటైర్మెంట్ గురించి వస్తున్న వార్తలపై స్పందిస్తూ.. “ప్రస్తుతానికి నాకు అలాంటి ఆలోచనే లేదు. చేతికి కట్లు ఉండటం చూసి రిటైర్మెంట్ గురించి మాట్లాడటం కాస్త వింతగా ఉంది. నేను ఇంకా ఆ దశకు చేరుకోలేదని భావిస్తున్నాను” అని మిచెల్ స్టార్క్ స్పష్టం చేశాడు. గత కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉండి.. కేవలం ఫిట్‌నెస్, గాయాల నుంచి కోలుకోవడంపైనే దృష్టి సారించానని, ఇప్పుడు మైదానంలోకి తిరిగి రావడం తనలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని స్టార్క్ కుండబద్దలు కొట్టాడు. 35 ఏళ్ల వయసులో కూడా తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని ఈ సందర్భంగా స్టార్క్ చాటిచెప్పాడు.రాజస్థాన్ ఇన్నింగ్స్ ప్రారంభమైన మొదటి ఓవర్‌లోనే మిచెల్ స్టార్క్ తన సత్తా ఏంటో చూపించాడు. యువ సంచలనం యశస్వి జైస్వాల్ మొదటి రెండు బంతుల్లోనే భారీ సిక్సర్‌తో స్టార్క్‌ను స్వాగతించినప్పటికీ.. స్టార్క్ మాత్రం తడబడలేదు. మూడో బంతికే అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను ఔట్ చేసి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత సెంచరీకి



చేరువవుతున్న రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌తో పాటు రవీంద్ర జడేజా వికెట్లను కూడా తీసి రాజస్థాన్ స్కోరు వేగానికి బ్రేకులు వేశాడు. 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి తన రాకను ఘనంగా చాటాడు.దాదాపు 3 నెలల పాటు ఏ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకుండా నేరుగా ఐపీఎల్ లాంటి హై-వోల్టేజ్ టోర్నీలో ఆడటం అంత సులభం కాదని స్టార్క్ అంగీకరించాడు. “బౌలింగ్ స్పీడ్ అందుకోవడానికి, మ్యాచ్ రిథమ్‌లోకి రావడానికి ఈ మ్యాచ్ నాకు బాగా ఉపయోగపడింది. నా మోచేయి గాయం కారణంగా కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ.. దానికి తగ్గట్టుగా బౌలింగ్ శైలిని మార్చుకుంటున్నాను. ఈ విజయం జట్టుకు ఎంత ముఖ్యమో, నా ఆత్మవిశ్వాసానికి కూడా అంతే ముఖ్యం. రాబోయే మ్యాచ్‌ల్లో నా బౌలింగ్ ప్రదర్శన మరింత మెరుగుపడుతుందని నమ్ముతున్నాను” అని స్టార్క్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# వైభవ్ సూర్యవంశీని చూసి భయపడ్డాను

## వైభవ్ సూర్యవంశీ భయం లేని ఆటగాడు

## ఢిల్లీ స్టార్ పేసర్ కైల్ జేమీసన్ ప్రశంసా

వైభవ్ సూర్యవంశీ ఆటతీరును ప్రశంసించాడు. “నా జీవితంలో 15 ఏళ్ల పిల్లాడిని చూసి ఇంతలా భయపడతానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ వైభవ్ భయం లేని ఆటగాడు. అతని కోసం మేము ప్రత్యేక ప్రణాళికలు రచించాం. రాజస్థాన్ జట్టుకు ఓపెనర్లు వైభవ్, జైస్వాల్ ఇచ్చే ఆరంభం చాలా కీలకం. అందుకే వారిని త్వరగా ఔట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ ప్లాన్ వర్కౌట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుకే అలా సెలబ్రేషన్ చేశాను.” అని కైల్ జేమీసన్ పేర్కొన్నాడు.రాజస్థాన్ రాయల్స్ జట్టు టాపార్డర్‌ను దెబ్బతీయడమే తమ ప్రధాన ఉద్దేశమని జేమీసన్ వివరించాడు. పవర్‌ప్లేలో పరుగుల వేగాన్ని అడ్డుకోవడానికి మిచెల్ స్టార్క్, తాను కలిసి చేసిన ప్రయత్నం ఫలించిందని చెప్పాడు. స్టార్క్ హై ఫుల్ టాస్‌తో ఒక వికెట్ తీయగా.. తాను అద్భుతమైన యార్కర్‌తో వైభవ్ వికెట్ తీయడం వల్ల రాజస్థాన్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని అడ్డుకోగలిగామని తెలిపాడు. జేమీసన్ మాటలు ఎలా ఉన్నా.. మైదానంలో అతను ప్రదర్శించిన దూకుడును బీసీసీఐ తీవ్రంగా పరిగణించింది.



ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతనికి ఓ డెమెరిట్ పాయింట్‌తో పాటు జరిమానా కూడా విధించింది. జేమీసన్ కూడా తన తప్పును అంగీకరించడంతో మ్యాచ్ రిఫరీ శిక్షను ఖరారు చేశారు. ఢిల్లీ మ్యాచ్ గెలిచినప్పటికీ, జేమీసన్ ప్రవర్తన మాత్రం ఈ మ్యాచ్‌లో ఓ మాయని మచ్చలా మిగిలిపోయింది.



# రఫ్ఫాడించిన రాహుల్, నిస్సంక

రాజస్థాన్ రాయల్స్?పై దిల్లీ క్యాపిటల్స్ రఫ్ఫాడించింది. గత మ్యాచ్‌లో ఆర్సీబీపై 75 పరుగులకే కుప్పకూలిన దిల్లీ రాజస్థాన్‌పై పంజా విసిరింది. 226 పరుగుల భారీ టార్గెట్‌ను సైతం అలవోకగా ఛేదించింది. ఫలితంగా హ్యాట్రిక్ ఓటముల తర్వాత గెలుపు బాట పట్టింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (75 పరుగులు), పాథుమ్ నిస్సంక (62 పరుగులు) మెరుపు హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారీ ఛేదనను దిల్లీ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రాజస్థాన్ బౌలర్లలో రవీంద్ర జడేజా, తుషార్ దేశ్‌పాండే, జోఫ్రా ఆర్చర్ తలో 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (90 పరుగులు) సత్తా చాటాడు. ధ్రువ్ జురెల్ (42 పరుగులు) రాణించాడు. చివర్లో డోనొవన్ ఫరీర్ (47 పరుగులు, 14 బంతుల్లో) రెచ్చిపోయాడు. దీంతో రాజస్థాన్‌కు భారీ స్కోర్ దక్కింది. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, కైల్ జెమీసన్, అక్షర్ పటేల్, నటరాజన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో దిల్లీ ప్లేఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఆ జట్టు ఇప్పటిదాకా 9 మ్యాచ్‌లు ఆడగా నాలుగింట్లో నెగ్గింది. ఐదు మ్యాచ్‌ల్లో ఓడింది. 8 పాయింట్లతో ప్రస్తుతం ఆరో స్థానానికి దూసుకెళ్లింది. మరోవైపు, రాజస్థాన్ 10 మ్యాచ్‌ల్లో నాలుగో ఓటమితో నాలుగో ప్లేస్‌లో కొనసాగుతోంది.

# బ్యాట్‌తో కుల్దీప్ ముఖంపై కొట్టబోయిన జడేజా..



ఐపీఎల్ 2026లో భాగంగా నిన్న రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన జరిగింది. రాజస్థాన్ టీమ్‌కు చెందిన రవీంద్ర జడేజా, ఢిల్లీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మధ్య ఈ ఘటన జరిగింది. అయితే వీరిద్దరూ కొట్టుకునే స్థాయికి వెళ్లారని చూపరులకు కనిపిస్తుంది. కానీ, అక్కడ జరిగింది అందుకు పూర్తి విరుద్ధం. రాజస్థాన్ రాయల్స్ జట్టు బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో ధ్రువ్ జూరెల్ అవుటైన తర్వాత 12వ ఓవర్‌లో జడేజా బ్యాటింగ్‌కు వచ్చాడు. అదే సమయంలో ఈ విచిత్ర సంఘటన జరిగింది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లు ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకోవడం కనిపించింది. ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కుల్దీప్ తన వైపు రావడం గమనించిన జడేజా, తన టీమ్ఇండియా పార్ట్‌నర్‌ను భయపెట్టాలనే ఉద్దేశంతో వ్యూహాత్మకంగా బ్యాట్ ఝుళిపించాడు. అయితే, కుల్దీప్ ఏమాత్రం చలించకుండా, జడేజా భుజాలపై చేతులు వేసి తేలికగా నెట్టాడు. జడేజా తన బ్యాట్‌ను అంపైర్‌తో తనిఖీ చేయించుకోబోతుండగా, కుల్దీప్ అతడిని పట్టుకుని మళ్లీ నెట్టాడు. వారి మధ్య జరిగిన ఈ సరదా వాగ్వాదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్ ద్వారా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వరుసగా మూడు ఓటముల పరంపరకు ముగింపు పలికి, ఐపీఎల్‌లో తమ అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌ను పూర్తి చేసింది. జైపూర్‌లో 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్న క్రమంలో, ఓపెనర్లు కేఎల్ రాహుల్, పతుమ్ నిస్సంకల అర్ధశతకాల చెలరేగిన వేళ రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఢిల్లీ ఘనవిజయం సాధించింది. పతుమ్ నిస్సంక 33 బంతుల్లో 62 పరుగులతో ఛేజింగ్‌లో రాజస్థాన్ జట్టుపై అద్భుతమైన ఆరంభాన్ని అందించగా, కేఎల్ రాహుల్ 40 బంతుల్లో 75 పరుగులు చేసి ఢిల్లీని విజయానికి చేరువ చేశాడు. నిస్సంకతో కలిసి 110 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పిన సమయంలో రాహుల్ అతనికి సహకరించినప్పటికీ, నిస్సంక అవుటైన తర్వాత డీసీ ఇన్నింగ్స్‌కు ఎంతో అవసరమైన ఊపునిచ్చాడు. చివరికి, నితీష్ రాణా (33), అశుతోష్ శర్మ (25లి), ట్రిస్టన్ స్టబ్స్ (18లి) అందించిన విలువైన ఇన్నింగ్స్‌తో రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ 50 బంతుల్లో 90 పరుగులు చేసి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. ఇది ఈ సీజన్‌లో అతని మొదటి యాభైకి పైగా స్కోరు. అదే సమయంలో, డోనోవన్ ఫెరీరా 14 బంతుల్లో 47 నాటౌట్ పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో, బ్యాటింగ్ ఎంచుకున్న == జట్టు 225/6 అనే బలమైన స్కోరును నమోదు చేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ‘వేపింగ్’ చేస్తూ పట్టుబడి జరిమానాకు గురైన పరాగ్, తొలి రెండు ఓవర్లలోనే యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4) అవుటైన తర్వాత, ధ్రువ్ జురెల్ (42)తో కలిసి ఇన్నింగ్స్‌ను పటిష్టం చేశాడు.

# మీరు చదివే ప్రతిదానిని నమ్మకండి

**- క్రీడా వ్యాఖ్యాత యెషా సాగర్**

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఒక యువ క్రికెటర్ మరియు మహిళా యాంకర్ మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని, అందులో ఆ క్రికెటర్ ఆమెను తీవ్రంగా నియంత్రిస్తున్నాడని వార్తలు గుప్పుమన్నాయి. జర్నలిస్ట్ అభిషేక్ త్రిపాఠి చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. అధికారికంగా పేర్లు వెల్లడించనప్పటికీ, నెటిజన్లు మాత్రం ఆ జంట సమీర్ రిజ్వీ, యెషా సాగర్ అని ఒక నిర్ణయానికి వచ్చేశారు.సమీర్ రిజ్వీ తనపై మత మార్పిడి కోసం ఒత్తిడి చేస్తున్నాడని, క్రీడా వ్యాఖ్యాతగా పని చేస్తున్న సమయంలో ఇతర క్రికెటర్లతో షేక్ హ్యాండ్ చేయకుండా కేవలం నమస్కారం మాత్రమే చేయాలని షరతులు విధించాడని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా, ఆమె సామాజిక మాధ్యమ ఖాతాల నుంచి కొన్ని రకాల ఫొటోలను తొలగించాలని కూడా ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇవి అత్యంత సున్నితమైన అంశాలు కావడంతో ఈ వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది.ఈ వివాదం మరింత ముదురుతుండటంతో యెషా సాగర్ తన సోషల్ మీడియా వేదికగా ఒక రహస్య సందేశాన్ని పంచుకున్నారు. “సోషల్ మీడియాలో మీరు చూసే లేదా చదివే ప్రతిదానిని నమ్మకండి” అని ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా సమీర్ రిజ్వీతో తనపై వస్తున్న ఆరోపణలను ఆమె పరోక్షంగా ఖండించారు. అయితే, సమీర్ రిజ్వీ ఇప్పటివరకు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇరు పక్షాలు ప్రస్తుతం ఈ సున్నితమైన అంశంపై మౌనాన్ని పాటిస్తున్నాయి. యెషా సాగర్ ప్రముఖ క్రీడా వ్యాఖ్యాత, మోడల్. పంజాబ్‌లోని లూధియానాలో జన్మించిన ఆమె, ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లారు. తొలుత పంజాబీ మ్యూజిక్ వీడియోల ద్వారా గుర్తింపు పొందిన ఆమె, తర్వాత క్రీడా రంగంపై ఆసక్తితో వ్యాఖ్యాతగా మారారు. గ్లోబల్ టీ20 కెనడా, యూపీ టీ20 లీగ్, మహిళా ప్రీమియర్ లీగ్ వంటి వేదికలపై ఆమె పనిచేశారు. నివేదికల ప్రకారం, యూపీ టీ20 లీగ్ సమయంలో సమీర్ రిజ్వీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సమీర్ రిజ్వీ ఢిల్లీ క్యాపిటల్స్



తరపున అద్భుతంగా రాణిస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో 149.28 స్ట్రైక్ రేట్‌తో 209 పరుగులు చేశారు. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడినప్పటికీ, ఈ ఏడాది ఢిల్లీ జట్టులో ఆయన కీలక ఆటగాడిగా మారారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు

## టాలెంట్‌ను ప్రోత్సహించే విధంగా మార్పులు

ద

ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ంఞజీటıపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.






# జూన్ 26న లెనిన్ విడుదల

'ఏజెంట్'వంటి డిజాస్టర్ తర్వాత 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు అఖిల్ అక్కినేని. ఇటీవల ఈ చిత్రం గురించి కింగ్ నాగార్జున పాజిటివ్‌గా స్పందించడంతో.. అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఇది అఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రమవుతుందని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. అయితే లెనిన్ సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ఇప్పుడు తెరపడింది. లెనిన్ వాయిదా పడుతందనే వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా పరిస్థితులు అనుకూలించాయి. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో ఎలాంటి పోటీ లేకుండా జూన్ 26న 'లెనిన్' సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు మార్గం సుగమమైంది. ఇతర పెద్ద సినిమాల పోటీ లేకపోవడం లెనిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

-----

# బోల్డ్ సీన్స్‌పై కియారా యూ టర్న్


కన్నడ స్టార్ యష్ హీరోగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ కలిసి నటిస్తున్న టాక్సిక్ సినిమా తాజాగా సోషల్ మీడియాలో భారీ చర్చకు దారి తీసింది. ముఖ్యంగా సినిమాలోని బోల్డ్ కంటెంట్, దాని చుట్టూ తిరుగుతున్న గాసిప్‌లు, మరియు హీరోయిన్ కెరీర్‌పై దీని ప్రభావం.. ఇవన్నీ కలిపి ఈ ప్రాజెక్ట్‌ను మరింత హాట్ టాపిక్‌గా మార్చాయి. రీసెంట్ టైమ్స్ లో ఇండియన్ సినిమాల్లో బోల్డ్ కంటెంట్ పెరుగుతుందనేది స్పష్టమైన ట్రెండ్. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, గ్లోబల్ కంటెంట్ ఎక్స్‌పోజర్ కారణంగా డైరెక్టర్లు మరింత రియలిస్టిక్, ఎమోషనల్ మరియు బోల్డ్ ట్రీట్‌మెంట్ వైపు మళ్లుతున్నారు. అయితే ఈ విషయంలో ఆడియన్స్ యాక్సెప్టెన్స్ మాత్రం ఇంకా మిక్స్డ్ గానే కనిపిస్తోంది. అర్బన్ ఆడియన్స్ ఈ మార్పులను స్వాగతిస్తున్నా, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మాత్రం ఇంకా కొంత రిజర్వేషన్ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టాక్సిక్ లాంటి బోల్డ్ యాక్షన్ డ్రామా ఎంతవరకు కనెక్ట్ అవుతుందో అనేది ఆసక్తికర ప్రశ్నగా మారింది. ఇదే సమయంలో, కియారా అద్వానీ కెరీర్ లో ఈ సినిమా కీలక మలుపుగా భావించవచ్చు. ఇప్పటి వరకు గ్లామరస్, రొమాంటిక్, కమర్షియల్ రోల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఈసారి మరింత బోల్డ్, ఇంటెన్స్ పాత్రను ఎంచుకోవడం ఒక రిస్కీ స్టెప్‌గా కనిపిస్తోంది. ఇది ఆమెను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశాన్ని కూడా విస్మరించలేం. ముఖ్యంగా సీన్ లెంగ్త్ లేదా ప్రెజెంటేషన్‌పై వచ్చిన తాజా గాసిప్‌లు, ఆమె కెరీర్ స్ట్రాటజీపై కొత్త చర్చలకు దారితీశాయి. ఈ సినిమాలో తాను నటించిన బోల్డ్ సీన్స్ ను ట్రిమ్ చేయాలని కృతి మేకర్స్ ను కోరినట్టు తెలుస్తోంది. షూటింగ్ టైమ్ లో ఈ సీన్స్ తన అనుమతితోనే జరిగినప్పటికీ, ఇప్పుడు ఫైనల్ అవుట్‌పుట్ చూశాక కృతికి ఇబ్బందిగా అనిపించి, తన డెసిషన్ ను మార్చుకున్నారని, అందుకే ఆ సీన్స్ ను సినిమాలో నుంచి తొలగించాలని డైరెక్టర్ ను సంప్రదించినట్టు తెలుస్తోంది. సాధారణంగా సినిమా షూట్ సమయంలో నటీనటులకు స్క్రిప్ట్, సీన్ బ్లాకింగ్, కెమెరా ట్రీట్‌మెంట్ గురించి ముందుగానే అవగాహన ఉంటుంది.



# వారణాసి కోసం జర్మనీలో మహేశ్‌బాబు

రాజమౌళి – మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న 'వారణాసి' కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ బాబు జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ లో ఉన్నారు. అక్కడ ఆయన ఫిట్‌నెస్, వెల్‌నెస్ నిపుణులు డాక్టర్ హ్యారీ కోనిగ్ పర్యవేక్షణలో కఠినమైన శిక్షణ పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను మహేశ్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ట్రెక్కింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ వారణాసి కోసం సిద్ధమవుతున్నట్లు క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ ప్రేక్షకులను ఆకర్షించడమే లక్ష్యంగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాలతో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.






# పృథ్వీరాజన్ సుకుమారన్...ఐ నోబడీ

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఐ, నోబడీ.. 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.

# ఆధ్యాత్మిక రహస్యాల చుట్టూ తిరిగే 'అగధ'

ఆధ్యాత్మిక రహస్యాలు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తూనే ఉంటాయి .. ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తూనే ఉంటాయి. దైవిక శక్తులు .. అవి చూపించే ప్రభావం చుట్టూ ఈ తరహా కథలు నడుస్తూ ఉంటాయి. ఇలాంటి కథలు గతంలో ఎమ్మెస్ రాజు బ్యానర్లో రూపొందాయి. కథాకథనాల పరంగా అలరిస్తూ, బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను నమోదు చేశాయి. అలాంటి ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'అగధ'. టైటిల్ తో .. ఆ టైటిల్ ను డిజైన్ చేసిన తీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన సినిమా ఇది. సీనియర్ నటి మంజుల మనవరాలు .. వనిత విజయ్ కుమార్ కూతురు 'జోవిక' ఈ సినిమాలో ప్రధానమైన పాత్రను పోషించింది. రీసెంటుగా వదిలిన ఆమె పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉల్కా గుప్తా .. కామాక్షి భాస్కర్ల పోస్టర్లు కూడా ఈ సినిమాపై అంచనాలు పెంచాయని చెప్పాలి. ఆదివరహా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమా, ప్రస్తుతం పోస్టు ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఆధ్యాత్మిక రహస్యాలు .. దైవిక శక్తుల చుట్టూ తిరిగే కథ ఇది. అందువలన గ్రాఫిక్స్ కి ఎక్కువ అవకాశం ఉన్న కంటెంట్ ఇది. సినిమా నిడివిలో 45 నిమిషాల పాటు గ్రాఫిక్స్ ఉంటాయని చెబుతుండటం ఆడియన్స్ లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. 85 రోజుల పాటు షూటింగు జరుపుకున్న ఈ సినిమా, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా, సంచలనాన్ని సృష్టించడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613